చారిత్ర ప్రసిద్ధమైన ప్రదేశాల గురించి చదివినప్పుడే మన మనస్సుల్లో చూడాలనే తహతహ సహజం కాబోలు. ఆ శిల్పాలు, కొత్త పరిచయాలు, అప్పుడప్పుడు గుర్తు వచ్చి మధుర స్మృతుల్ని రేపుతుంటాయి. వాటిని చూసినతరవాత నా కలా తరచు గుర్తొచ్చేది... లేపాక్షి.

నాలో సగాన్ని, మా రెండు పెంకి ఘటాల్ని తీసుకుని, చిన్నకొండ మీదున్న పెద్ద ఆలయపు ముఖ ద్వారంలో అడుగు పెట్టాను. ఆలయ పూజారి 'గైడ్' అవతారం ధరించి మమ్మల్ని ఆహ్వానించాడు.

'అయ్యా వీరభద్రస్వామి వీక్షణాల కెదురుగా ఆలయ ప్రవేశం చెయ్యకూడదు.' అంటూనే ఎడమవైపు దారి తీశాడు. లోపలి ప్రాకారం మీద ఏవో లిపిలోని రాతలు చూపిస్తూ 'నాలుగొందలేళ్ళ క్రితం అళియరామ రాయల పరిపాలనా కాలంలో పెనుకొండ దుర్గాధిపతి విరుపణ్ణచే ఈ ఆలయం నిర్మించబడింది. అనాటి హళ (పాత) కన్నడ లిపి ఇది. ఈ బండమీద ఉలితో గీసిన బొమ్మ విరుపణ్ణది. ఈ చిన్ని కాంక్రీటు గుట్ట అనాటిదే. వెలుపలి ప్రాకారానికి ఆనుకొన్న మంటపాలు యాత్రికుల బస కోసం ఒక్కొక్కటి వివరిస్తున్నాడు.

విజయ వాటిని తడుముతూ ఏవో సందేహాలు వచ్చి, ఎన్నో ప్రశ్నలు వేస్తూ చాదస్తంగా అడుగుతోంది. అతను చెప్తున్నాడు.

'ఈ ఏక శిల పక్కగా వినాయక విగ్రహాన్ని తొలిచారు. అటు ఆది శేషుణ్ణి మలిచారు' అంటూ ముందుకు నడవబోయాడు.

విజయ సంచిలో టెంకాయ తీసి కొట్టి, నివేదించి, ఒక చెక్క వదిలేసి, మరొకటి ఆ సంచిలో పడేసింది. భక్తితో మొక్కుతూ పెద్దాడి చేత మొక్కించ బోయింది. వాడొప్పుకోలేదు.

చంటాడి బుల్లి చేతులెత్తి మొక్కించింది.

నవ్వుతున్న నాకేసి చూసి 'ఊ...గొప్పే' అంటోంది. ముందుకి గైడు ననుసరించాము.

'ఆది వంటశాల శిల్పాలు చెక్కుతూ మధ్యాహ్న భోజనానికి వచ్చారు శిల్పులు. వంట కాలేదు. ఆగండి నాయనా అన్నది తల్లి. పూరికే కూర్చోవడమెందుకని ఈ ఆదిశేషుని ఒకే శిలపై మలిచారు వాళ్ళు.' పావన వట్టంలా శరీరాన్ని చుట్టుకొన్న అయిదు పడగల సర్పరాజు ఠీవిగా నింగివైపు చూస్తున్నాడు. విజయ కనులుమూసుకుని మొక్కుతోంది.

పెద్దాడు మెట్ల మీద కెక్కుతూ 'ఇక్కడే ఉండండి. చూసొస్తాను' అంటూంటే ఎక్కడ పడతాడోనని విజయ గూడా వెళ్ళింది.

'భోజనానికి రమ్మని పిలవడానికి వచ్చిన తల్లి శిల్పాన్ని చూస్తూ తన కొడుకుల ప్రజ్ఞకి మురుస్తోంది. ఆమె దిష్టి తగిలి శిల్పం బీటలు తీసింది. శివలింగం రూపు దాల్చలేదప్పటికి. అందుకే మనవాళ్ళు తల్లి దిష్టి పిల్లలకి ప్రమాద మన్నారు. ఈ శివలింగాన్ని తరవాత ప్రతిష్ఠించారు. అందుకే ఆ రాయి పేరు' వివరిస్తున్నాడు.



# రెప్పని కాచిన కన్ను

'వీరేంద్ర'

'ఇవతనున్న శిల్పం చెంత చూస్తే ఆదిశేషుడు కనబడతాడు. పూరవతల ఉన్న శిల్పం ఇక్కడికి కనబడదు సార్.' చెపుతూనే ముందుకి నడిచి అసంపూర్తిగావున్న కళ్యాణ మంటపం వద్దకి తీసుకెళ్ళాడు.

వివిధ శిల్ప విన్యాస శోభితమైన ఆ మంటపాన్ని చూసి విచారిస్తూ, ఈ కట్టడం ఆగిపోయిందేం?' కళ్ళు చిట్లించాడు.

'ఈ ఆలయ నిర్మాత విరుపణ్ణ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగపరచినట్టు వార్తలంది రాయలు పర్యవేక్షిస్తానన్నాడు. ఆ మాట విని అవమాన భారంతో ఆయన తన కన్నులు పెరిక్కొని ఇదిగో, ఆ గోడ కేసి కొట్టాడట. ఇప్పటికీ అక్కడ చిన్ని చిల్లు, నెత్తుటి మరకలు ఉన్నాయి.' చూపిస్తున్నాడు.

'చ్చు...చ్చు...చ్చు.... బాధ పడుతోంది విజయ.

మంటప స్తంభాల మీద నున్న బొమ్మల్ని, అప్సరసల్ని, త్రిమూర్తుల్ని దేవతాగణాల్ని పురాణంలా చెప్తున్నాడు.

శ్రద్ధగా వింటూంది విజయ.

'ఈ స్తంభాలపై నున్న డిజైన్లు అయిదు వేల రకాలు. ఇవే ఈనాటి నేత చీరల బార్డర్లు..."

ఏదో చెప్తుండగానే విజయ ఎటేని పరీక్షగా చూస్తూ 'మరేనండోయ్' అబ్బురపడు తోంది.

పుంటపొన్ని చుట్టీ వచ్చాక బండవిూదున్న పెద్ద పాద ముద్ర చూపి 'సీతమ్మ వారి పాదం. ఈ బొటన వ్రేలితో ఎప్పుడూ నీరూరుతుందండీ' నీళ్ళు తుడిచి, తిరిగి పూరడాన్ని చూపిస్తున్నాడు.

విజయ ఆ నీళ్ళు నెత్తి మీద జల్లుకుని, నాకేసి విలకరింపింది. 'ఏ... మురికినీళ్ళు' విసుపు మొహం పెట్టాను.

"అబ్బ... గంగ్రడి బుద్ధులే. ఏదీ పమ్మరు. ఇది మహిమ కాదా?' కసురుతోంది.

'గంగలో అభిషేకం చేసే నీరు, ఏ రాతి పొరల్లోంచో వస్తుందేమో?' తేలిగ్గా కొట్టి పారేశాను ఆ మాటల్ని.

"కొదండయ్యా ఇలాటి పాద ముద్ర పెను కొండ గుట్టమీద కూడా ఉంది." చెప్పబోయాడు ఆయన.

'ఆ... శిల్పాల చమత్కారం ఇది.' రాక్షసి పాదంలా ఉంది.' వెక్కిరిస్తున్న నా వైపు కొర కొరా చూస్తోంది విజయ.

ఆలయ ముఖ మండపంలో ప్రవేశించాము.

'అయ్యా! జటాయువు రావణుడితో యుద్ధం చేసిన పర్వతం ఇది. గాయపడ్డ ఆ పక్షిని రాములవారు 'లే పక్షి' అన్నారట. ఆ పదం కాల్రకమేణా 'లేపాక్షి' అయింది' అంటూ రామాయణాన్ని వివరిస్తుంటే భక్తి పారవశ్యంతో ఆహా... అయ్యో... విజయ నిట్టూర్పులు.

ఒక స్తంభంపై అప్సరస నాట్య భంగిమ, వాద్యగాళ్ళు, మరో స్తంభంపై మోకాళ్ళ మీదికి జారిన చీరతో నగ్నంగా పార్వతి ఆదిభిక్షువుకి భిక్ష వేస్తోంది. ఆ పురాణ గాథలు చెప్తున్నాడు.

ఆ వర్ణనకి చెవులు, శిల్పాలపై కళ్ళు భక్తికి మనసు అప్పగించింది విజయ.

వ్రేలాడే స్తంభం, మిద్దె క్రింది భాగంలో రంగుల చిత్రాలు స్త్రీల కొప్పుల అలంకరణలు గళ్ళ గళ్ళ వర్ణిస్తూ ఇప్పటి ఫ్యాషన్ల మీద చెణుకులు విసురుతున్నాడు గైడు.

ఆ నిర్మాణ వైభవాన్ని శిల్ప సౌందర్యాన్ని మెచ్చుకుంటున్నాము.

మా ముందొక జంటకి ఇంగ్లీషు, తెలుగుభాషలో మరొక గైడు వర్ణిస్తున్నాడు.

ఆత చున్నిలా, బక్క పల్చగా అర్భకంగా ఉన్నాడు భర్త. ముప్పయ్యేళ్ళుండవచ్చు. అన్నికీ మునుపటికి నిండి ఉంటాయి. పిల్లలు లేరు కాబోలు పిటపిట లాడుతూంది ఆ ప్రౌఢ.

ఆమె చీర ఏ వొంపుల్ని దాచలేక పోతోంది. ఆమె నవ్వులతో జోకులతో పదేళ్ళ వయస్సు తగ్గించుకొని అల్లరిచేస్తుంటే మురిసిపోతూ ఆమె వెనక నడుస్తున్నాడు అతడు.

విజయని, ఎత్తుకుని ఉన్న చంటాణ్ణి, పెద్దాణ్ణి మార్చి మార్చి చూస్తున్నా.

ఆ జంట ఆలయంలో ప్రవేశించింది.

విజయ ఇంకా రాదేమిటా? అని వెను తిరిగాను.

ఆ చిత్రాల గాథల్ని తరచి తరచి అడుగు తోంది గైడుని. వోపిక తెచ్చుకుని చెబు తున్నాడు.

'త్వరగా రా' తొందర పెట్టాను.

వీరభద్ర విగ్రహాన్ని లో కప్పుపై చిత్రించిన వీరభద్రుని చిత్రాన్ని చూపి, ఎడమ వైపు మళ్ళాము. విజయ కుడి వైపు వున్న భద్రకాళికి పూజ చేయిస్తోంది.

స్తంభం మీద నున్న పద్మిని శిల్పాన్ని చూసి మహత్తర ఆనందానుభూతితో మనో నేత్రంపై వరూధినీ, వూర్వశీ, మేనక వివిధ విన్యాసాలతో నాట్యం చేస్తున్నట్టు అనిపిస్తూంటే నా జన్మ తరించినట్టు పరవశిస్తున్నాను. అప్రయత్నంగా స్పృశిస్తున్నాను.

ఇంతలేసి కన్నులు, సంపెంగ ముక్కు, ఉన్నత పీన పయోధరాలు పిడికెట ఇమిడే నడుము, పులిన శ్రోణి భారమూ, కరభోరులు, అంగాంగం అంత రంగాన వర్ణంగా ఉద్విగ్నంగా పరిస్తున్నాయి.

అదే సమయంలో అటువైపు పురుష విగ్రహాన్ని స్పృశిస్తూ వాలుగా వెకిలిచిన అన్ని కోణాలలో చూడ్డానికి వస్తూ నన్ను ఢీకొట్టి నా విశాల వక్షంపై వాలి, నా కరకు దండల అండన అపుకొంది.

ఉలిక్కి పడిన నాకు పద్మిని శిల్పం ఒరిగి ఒళ్ళో పడిందేమోనన్న భ్రమ కలిగింది.

గైడు 'సార్... సార్' కంగారుగా అరుస్తుంటే కంటిల్లోంచి తేరుకొని ఆమెని నిలబెట్టి వది లేశాను.

ఈ దృశ్యం విజయ చూసిందేమో? అని నేను.

భర్త చూపుల్ని భరించే దెలా? అని ఆమె చుట్టూ చూశాము.

మా విజయ ఇటు, ఆమె భర్త అటు పవిగోపాల చుట్టూ ఏదో శ్లోకాన్ని మననం చేసుకుంటూ తిరుగుతున్నారు.

'హమ్మయ్య' అసంకల్పితంగా పైకే అనే శాను.

చివుక్కున నవ్వింది ఆ ప్రౌఢ... కాదు ఆ పద్మిని. నాలిక్కరుచుకొని ఉడుక్కున్నాను ఆమెకి దొరికిపోయినందుకు.

అనన్త్యగుహ, ఖజానా గది, రామలింగేశ్వర స్వామి పార్వతి అమ్మవారిని విజయ చంటాణ్ణి తీసుకు వెళ్ళి దర్శించి, టెంకాయ కొట్టి మొక్కి వస్తూ ద్వారంలో నిలబడి ఉన్న నన్ను లెన వెంట రాలేదని కసురుకొంది.


మా పెద్దాడు చప్పట్లు కొడుతున్నాడు.

నేను నవ్వుతుంటే కసిగా త్వరగా మెట్లు దిగి వెళ్ళిపోతోంది విజయ.

కావాలని ఆలస్యం చేస్తూ ఆ సజీవ పద్మిని వైపు ఓసారి భంగిమల్లో నిలబడి చూస్తున్నాను.

ఆమె గూడ భర్త వెనక నడుస్తున్నా నా అర అడుగుల ఆకారాన్ని, తనలో చెలరేగే తియ్యని అల జడిని వంటిలో క్రింది పెదవి పై అదిమి పెడుతూ తిరిగి తిరిగి చూస్తోంది.

అన్నట్టు రోగిలా అతడు. భువికి దిగిన దివ్య శిల్పంలా ఆమె. ఆకలి గొన్న కామసింహంలా నేను.

సాటిలేని
కేమలిన్
పిస్టన్ పెన్నులు
మీ సమయం వృథా కాదు.
సిరా పోసేటపుడు ఏమాత్రం ఇబ్బంది వుండదు. కేమలిన్ పిస్టన్ పెన్ను యొక్క నిర్మాణపు తీరు మీ పనిని ఎంతో సులభం చేస్తుంది.
ఒకసారి నింపండి. లేదా గమనించండి.


నింపడం ఎంతో సులభం
పిస్టన్ క్రిందికి తోయండి.
సిరాలో ముంచండి.
పిస్టన్‌ను పైకి లాగండి.
అంతే – పెన్ను నిండింది!
ఇంజక్షన్
పిస్టన్ పెన్ను 48
SI 792 Tel

అర్ధాకలితో పకపకలాడే భిక్షహారిణిలా విజయ. రెండు కాన్పులకే చేసిన ఆపరేషన్ల వల్ల లావు తగ్గి, లావణ్యం మిగుల్చుకోని, గాలి తగ్గిన బుడగల్లా గుండెలు, లోతుకు పోయిన కళ్ళు, పల్చగా పాలిపోయిన చెక్కిళ్ళు, నిస్సహాయత. బలహీనత ప్రకటిస్తున్నాయి ఆమెని.

హైక్లాసు సొసైటీలో జీవిస్తున్న నా శరీరం మంచుకి పొంగి, కరకరా నమిలిన చికెన్ పైలకి బలిసి, బలిష్ఠ పొందు కోసం అపురావు రంటోంది.

'సుఖవ్యాధులకి జడిసి లాక్మింగు వాయులకే పోను. కుసుమ రోగానికి వ్యభిచారమే కారణమన్న సంగతి తెలిసినప్పటి నుండి 'డిబేచర్స్' అంటేనే ఎలర్జీ నాకు.

తీరిక అంతగా దొరకని వ్యాపార వ్యవహారాల వల్ల తాత్కాలికంగా అణచబడే కోరిక.

అసలో అందబోతున్న దోర మగ్గిన పండులా పద్మని.

ఈ జంటల్ని ఇలా కలుపుతాడేమిటి భగవంతుడు! 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అన్నట్లుండే వాళ్ళు చాలా అరుదు. చ ... భగవంతు డేవడు? అసలుంటేగా ... మహపొరపాట్ల వల్లనేమన ఆరోగ్యాలు ఇలా తగులాడు తున్నాయి.

ఆలోచిస్తూ, విసుక్కుంటూ మెట్ల మీద కూర్చున్న విజయ కెదురుగా కూర్చున్నాను. పరిచి లోంచి కొబ్బరి చెక్కలు తీసి పగలగొడుతోంది.

పైన మెట్లు దిగుతున్న పద్మని హైహీల్సు టక టక మెట్ల ప్రక్కపిట్ట గోడ రైలింగ్ పట్టుకు దిగుతున్న ఆమని హావాలు చెప్పుకు తప్పవు.

ఆమె చూపులు ... నా మీద.

కాలు జారుతుందేమోనని ఆమని కళ్ళు మెట్ల మీద.

ఆమె కాళ్ళు తడబడ్డాయి నా చూపులు తట్టుకో లేనట్లు అంతే ... కాలు జారినట్లు ఒరిగిపోతోంది చప్పున లేచి పట్టుకున్నా. పొదివిన చేతుల్లో ఒదిగి ఎగసి పడే గుండెలతో స్పృహ తప్పిన ట్టుండి పోయింది.

కెవ్వున కేక వేసింది విజయ.

"అయ్యో ... వారు పట్టుకోకపోతే నిక్షేపంగా చచ్చిపోదువు గదే" నెత్తి మొత్తుకుంటూ అరిచి.

"వెళ్ళి నీళ్ళు తేవయ్యా" విసుక్కున్నాను.

ఈ అన్యాయానికి లోలోపల ముడుచుకున్నా పైకి అభినయిస్తూ.

"ఆ మెట్ల పీడకి తీసుకు పదండి ... పాపం... భయపడి ఉంటారు" అమాయకంగా విజయ.

రెండు చేతులా ఎత్తి మెట్ల పైకి వెళ్ళి, చదునైన చోట మెట్ల పీడన, గడ్డిలో పడకోబెడదామని నా ఉద్దేశ్యం.

ఇదేమిటో తెలిక ఆశ్చర్యంగా పిల్లలూ, ఫైకీ చూస్తూ ఉండిపోయారు.

ఆమె శ్వాస పరిమళాన్ని పీలుస్తూ, నా కఠిన వక్షానికి మెత్తగా తగిలే ఆమె పీన పయోధర స్పర్శకి పులకిస్తూ నా చేతిని వేడెక్కిస్తున్న ఆ నితంబ

# కర్తవ్యం

కవి ధర్మం
రాసుకుంటూ పోడం
కవిత ధర్మం సమాజాన్ని
మేలుకొలపడం!

-ఎల్లోరా

భారపు వంపులు, వాటిలోని కామాగ్నిని ప్రజ్వరిల్ల జేస్తున్నాయి.

ఆమె ముఖంలోకి ఆడే పనిగా చూస్తున్నా.

అర్ధనిమీలిత నేత్రాలతో అలసటగా, ప్రశంసగా చూసి, వెంటనే మూసుకొంది. అమ్మదొంగ... జాణవే అనుకుంటూ విజయ కనుకుకోగానే గడ్డి మీద పడుకోబెట్టా.

శాంతలో ఆమెకు నీళ్ళు తెచ్చాడు. విజయ ఆమె ముఖంపై నీళ్ళు చల్లి, కొంగుతో తుడుస్తూంది.

ఆ చల్లదనానికి ఉలికిపడుతూ, వెంటనే లేస్తే అనుమానిస్తారని కాబోలు పది నిమిషాలు ఆగి "హా.. హా ... మూలుగుతోంది. కనులు నెమ్మదిగా తెరిచి రెప్ప లల్లారుస్తోంది.

మాష్టారు తీసి కాఫీ పట్టుమ్మని అతన్ని పంపేశాను. 'శిల్పాల్ని తడుముకుంటూ నడుస్తున్న సంగతి మర్చిపో యుంటారు. సమయం నేను పట్టుకోకపోతే ...'' సొంత డబ్బా కొట్టడం బావుండ

ఫొటో — ఎస్. శివశంకరయ్య



దని పూరుకున్నాను.

"అమ్మా ... అంత ఒడుపుగా ఎలా పట్టుకున్నారు'' అనుమానిస్తోంది విజయ.

"ఏదో చప్పుడైతే పైకి చూశా. అంతలో ఆమె ఒరిగిపోతున్నారు. ఎలా లేచానో ఎలా పట్టుకున్నానో నాకే తెలీదు'' వీర ఫోజు పెట్టాను.

"ఆ వీరభద్రుడే మీలో ఆవహించి ఉంటాడు'' అంటూ శిఖరం వైపు తిరిగి నమస్కరిస్తోంది విజయ.

"పిచ్చి మొద్దు. వీరభద్రుడు కాదే. మన్మథుడు'' మనసులో అనుకున్నా.

ఆమె నిట్టూరుస్తూ, లేచి, మోకాళ్ళపైకి బుగ్గ ఆన్చి కూర్చుంది.

"అక్కయ్యగారూ! భయపడకండి. కళ్ళు తిరిగాయి కాబోలు. వారు పట్టుకోబట్టి పెద్ద ప్రమాదం తప్పింది. బిడియపడకండి...'' విజయ చామన్యంగాని వేవో చెప్తోంది.

అతను కాఫీ తెచ్చాడు. బాగ్‌లో గ్లాసు తీసి కాఫీ పోసి ఆమె కిచ్చింది విజయ. చెమటలు కక్కుతూ ఆదుర్దాగా ఆమె ఆరోగ్యాన్ని గురించి అడుగుతున్నాడు ఆ అమాయకుడు.

"మిష్టర్ ...''

"సుబ్బారావు'' అందుకున్నాడు వెంటనే.

"యస్. మిష్టర్ సుబ్బారావు! డోంట్ వర్రీ. షి ఈజ్ ఆల్‌రైట్. ఎండ, తిరుగుడు ... అలసి ఉంటారు. కంగారేం లేదు. ఆమె నౌ కరెక్ట్'' ఆమె వైపు తిరిగాను చిలిపిగా చూస్తూ.

"యస్. అంతే!'' కాఫీ సిప్ చేస్తూ కళ్ళెగరేస్తోంది తమాషాగా.

"మీ పేరు పద్మిని కదండీ'' అకస్మాత్తుగా అడిగాను.

ఆమె తొట్రుపడుతూ, 'అదో ... పద్మావతి .. మీరంత దగ్గరగా ఎలా పూహించారు?'' గుచ్చిగుచ్చి చూస్తోంది.

మా ఇద్దరి ముఖాల్ని మార్చి మార్చి చూస్తున్నాడు సుబ్బారావు.

"పద్మిని శిల్పంలా ఉన్నారని...'' చమత్కరించాను చొరవగా.

విజయ పక్కున నవ్వింది. పిల్లలిద్దరు చెట్టు దగ్గర ఆడుకుంటున్నారు. బెదురుతూ బిడియ పడుతూ, కంటి చివరల్నించి తప్పుకున్నామే నొసలు కురిపించింది, ఆమె.


చెప్పినట్టు నవ్వుతున్నాడు సుబ్బారావు.

మరి వే మారుకుంటూనా.

"మాది రాజమండ్రి. దక్షిణయాత్రలు చేస్తూ పెనుకొండ చుట్టాలింటి కొచ్చాము. అక్కడ్నుంచి ఇటువచ్చాము'' అన్నాడు సుబ్బారావు.

"అరె మాదీ కొవ్వూరే. మనకి గోదావ రొకటే అడ్డం. మిమ్మల్నెప్పుడూ చూసే అదృష్టం కలగలేదే!'' బాధ ధ్వనించేలా చెప్పాను.

"మా వారు ఎలక్ట్రిక్ గూడ్స్, రేడియోలు బిజినెస్ చేస్తున్నారు హిందూపురంలో. మా ఇంటికి మా ఆతిథ్యాన్ని స్వీకరించి మరీ వెళ్ళాలి. మళ్ళీ ప్రతమే మా పతినగారు ఇక్కడికి వస్తేనే, స్వీకరిస్తారు.'' విజయ వివరిస్తోంది.



"రాకపోతే నే నొప్పుకుంటా నేమిటి?" చనువుగా అన్నా.

"మరే. ఎత్తుకు నయినా తీసుకుపోతారు" చటుక్కున అని, బాగోదని సిగ్గుపడినట్లు నటిస్తోంది పద్మ.

జోకనుకుని సుబ్బారావు ముసిముసిగా నవ్వుతున్నాడు.

చిరుకోపం వచ్చిన విజయ నవ్వలేక నవ్వింది.

అందరం కలిసి బసవయ్య శిల్పం దగ్గరికి పూరు చివరికి వెళ్ళాం. పెద్దాణ్ణి పద్మ ఎత్తుకుంది. వాడి అదృష్టానికి ఈర్ష్య పడుతున్నా.

"ఇంతపెద్ద నంది మైసూరు చాముండీశ్వరీ ఆలయం వద్ద మరొకటి ఉంది." అంటోంది పద్మ.

ఆ శిల్పాన్ని చేత్తో రాస్తూ 'పురుషత్వానికి నిర్వచనం ఈ శిల్పం' అంటూ వోరకంట నన్ను చూసింది.

ఆమె పొగడ్తకి నా మనస్సు ఉరకలేస్తోంది.

బస్సెక్కి ఇంటికి చేరుకున్నాము.

చాల పరిచయమున్న స్నేహితుల్లా విజయ, పద్మ కలిసి వంటచేశారు. అందరం కలిసి భోజనాలుచేశాం.

తినగానే సుబ్బారావు బడలికగా పడుకొని, గుర్రు పెడుతూన్నాడు. వంట ఇంట్లో విజయ గిన్నెలు సర్దుతోంది.

పిల్లలు నిద్రపోతున్నారు.

'నిద్రమాత్రలు మూడు తెచ్చి పెట్టండి' గుస గుస లాడింది పద్మ. ఎందుకో అర్థంకాక ముఖం చిట్లించాను. 'మీ ఆవిడకి అవి కలిపిస్తే తెల్లారే దాకా మన ఇష్టం'సన్నగా చెప్పి తను గూడా లోనికి పోయింది.

వెంటనే బజారుకి వెళ్ళి మూడు నిద్రమాత్రలు, మూడు గోల్డుస్పాటులు తెచ్చాను.

తియ్యని కోరికతో ఒళ్ళంతా అదో తీపు.


వాళ్ళిద్దరూ వచ్చేలోపున బాటిల్సు వోపెన్ చేసి, ఒక బాటిల్లో కలిపి ప్రత్యేకంగా కొద్ది దూరం జరిపి ఉంచాను.

'దాహంగా ఉందన్నంత మాత్రాన ఇవి తెచ్చేశారా?' మురిపెంగా మందలిస్తోంది పద్మ.

ఆమె కో బాటిలిచ్చి, నేను తీసుకోబోయాను. విజయ ఆ బాటిల్సు అక్కడే ఉంచమని, వెళ్ళి మూడు అద్దాలు తెచ్చి మన స్నేహానికి జ్ఞాపకంగా ముందు స్వీట్లు తినాల' అంటూ మా ఇద్దరికీ ఇచ్చి, తనూ తింటూంది.

పత్రికల్లోవి, సినిమాల్లోవి ఏవో జోకు లేస్తోంది విజయ. విరగబడి నవ్వుతూంది పద్మ.

మోసపోయే విజయని తల్చుకుంటూ నేను నవ్వుతున్నాను. ఎవు డందించిందో బాటిల్సు నా చేతుల్లో ఉన్నాయి. అవి ఖాళీ చేశాకగాని నాకు గుర్తు రాలేదు ఏ బాటిల్ ఎవరిదో.



మూడు మంచాలమీద ఒకే హాల్లో పడుకొని కబుర్లు చెప్పుకుంటూనే ఉన్నాం. ఎప్పుడు నిద్ర పోయానో నాకే తెలీదు.

వెంటిలేటర్లోంచి ఎండ మీదపడి చురుక్కుమని, గబుక్కున లేచాను.

'ఏమండోయ్.! తెల్లారుజామున వాళ్ళింటికే వెళ్ళిపోయారు మన అతిథులు' చల్లగా చెప్తోంది విజయ.

'అంతటి అప్సరసని ఇంట్లో పెట్టుకుని ఇంత బండనిద్ర ఎలా పోయానా?' అలో చిస్తున్నా.

ఆ నిద్రమాత్రల డ్రింకు నేను తాగేశాను కాబోలు. నా తెలివి తక్కువకి విపరీతంగా బాధ పడిపోతున్నా.

ఈ బక్కపీనుగుకి ఒంట్లో సత్తువంతా తల కెక్కినట్టుంది. చిరాకుపడుతున్నా. చేతులారా చాను ప్రోగొట్టుకున్నా.

'ఏమండోయ్ ఆ పద్మ తక్కువదేంగాదు' బుగ్గలు నొక్కుకుంటూ నా ప్రక్కలో వచ్చి కూర్చుంది.

'ఏ...ఎలాంటిది?' కసురుకున్నాను.

'ఒక రాత్రివేళ లేచి, మీ పక్కమీదికి చేరి, మిమ్మల్ని రెచ్చగొడుతుందండోయ్. ఒళ్ళు నొప్పి అతో నాకు నిద్రపట్టలేదు. పొరపాటుపడుతోందేమో నని కొంతసేపు చూశాను. మీ ముఖాన్నిపట్టి కాసేపు అలా చూస్తుండిపోయింది. చక్కిలి గింతలుపెడుతోంది. దానిమీద నా కసహ్యం వేసింది. పద్మా...మీ వారు అదుగో అటు మంచంమీదున్నారు అని చెప్తూనే ట్యూబు లైటు వేశాను. అప్పుడు దాని మోహం చూడాలి..... ...పాపం ఒక్క నెంబరులో లక్ష రూపాయల ప్రైజు పోయినంత దిగులు, అవమానం...దొరికిన దొంగలా ఏదోలా అయిపోయింది. వెంటనే తన మంచంమీదికి పోయి పడుకొంది.

ముఖం చూపించలేక కాబోలు తెల్లవారు జామున మొగుణ్ణి లేపి, నాతో చెప్పి వెళ్ళిపోయింది.' కొంగుపట్టుకు లాగుతున్న చంటాణ్ణి ఉండరా విసుక్కుంటూంది.

పద్మమీద జాలితో ఎటో చూస్తుండి పోయాను.

'అది మీ ఒళ్ళో పడినప్పుడే అనుకున్నా. దాని కళ్ళన్నీ మీమీదే...తినేస్తున్నటు. ఛీ. ఛీ. పరాయి మగాడన్న ఇంగితం గూడా లేదు. ఈ రోజుల్లో ఎవళ్ళనీ నమ్మడానికి వీల్లేదుస్మీ....."

ఆ ప్రవాహం ఆగదు.

నా వాలకం కనిపెట్టి...'హు...కన్నే ఒకో సారి రెప్పని కాయాల్సొస్తుంది' వర్మగర్వంగా అంటూ బెడ్‌కాఫీ తేవడానికి వెళుతూంది.

'ఏం నాన్నా! అలా ఉన్నావ్' అంటున్నాడు పెద్దాడు ఫణి.

విర్రు విర్రున చూస్తుండి పోయా. ✶